ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 15.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రవాణా విస్తరణ, కాలుష్య నియంత్రణ కోసం మెట్రో ఫేజ్ –IIను పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

2. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కాంగ్రెస్ , బీఆర్ఎస్ చేస్తున్నది తప్పుడు ప్రచారమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు.

3. వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

4. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆశ చూపి నేడు మోసం చేసిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.

**రేవంత్ రెడ్డి**

రవాణా విస్తరణ, కాలుష్య నియంత్రణ కోసం మెట్రో ఫేజ్ –IIను పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రోజు సచివాలయంలో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. గతంలో ఫేజ్ –Iను నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థ ఫేజ్ –II ఏర్పాటుపై వారి నిస్సహాయతను వ్యక్తం చేయడంతో కేంద్రాన్ని ఒప్పించి ఫేజ్- II ఏర్పాటుకు రాష్ట్రం చొరవ

తీసుకుందని వివరించారు. సుమారు 30 వేల కోట్ల రూపాయలకు మెట్రో ఫేజ్- I ను 15 వేల కోట్ల రూపాయలకు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం కుదుర్చుకుందని ఈ మేరకు ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాల వల్ల మెట్రో సంస్థ నష్టాల తాకిడికి గురైందని IRFC సంస్థ ద్వారా 13 వేల 6 వందల కోట్ల రూపాయలు రుణం తీసుకోవడానికి కృషి చేశామని పేర్కొన్నారు. దీనిపై సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని IRFC నుంచి రాష్ట్రానికి బదిలీ కావాల్సిన నిధులను విడుదల చేసేందుకు చొరవ చూపాలని అన్నారు.

**BYTE: రేవంత్ రెడ్డి**

అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, విశాఖ పట్నం మెట్రోల కోసం సహకరించినట్లే హైదరాబాద్ మెట్రోకు కూడా కేంద్రం సహకరించాలని కోరారు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకుని మెట్రో ఫేజ్- II పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

MSM/RNU/HYD

**ఎస్.వి సుభాష్**

ఈ అంశంపై బిజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుసేందుకు ఎన్డీఏ ప్రభుత్వంపై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాజయం తప్పదనే భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఇటువంటి అబద్దపు ప్రచారాలు మొదలు పెట్టారని ఎన్వీ సుభాష్ విమర్శించారు. ఇప్పటికే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 కు నరేంద్రమోదీ ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని, 50 శాతం ఖర్చు భరించడానికి సిద్ధంగా

ఉందన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

డెస్క్

**ఎస్. రాంచందర్ రావు**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( SIR)పై కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్నది తప్పుడు ప్రచారమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... దేశంలో ఇప్పటి వరకు 12 సార్లు జరిగిన ఈ సాధారణ ఓటర్ల జాబితా ప్రక్షాళనను , మోదీ ప్రభుత్వం కొత్తగా తెచ్చిందనడం సరికాదన్నారు. గతంలో దీనిని సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీతో పాటు దేశ సరిహద్దుల్లో రోహింగ్యాలు , బంగ్లాదేశీయులు, వేలాదిమంది పాకిస్తానీయులు అక్రమంగా ఓటర్లుగా నమోదవుతున్నారని ఆరోపించారు. అర్హులైన భారత పౌరుల ఓటు హక్కును కాపాడటమే 'SIR' లక్ష్యమన్నారు. దొంగ ఓట్ల రాజకీయాలకు కాంగ్రెసే చిరునామా అని, అలహాబాద్ తీర్పు తర్వాత ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన చరిత్ర ఆ పార్టీదేనని రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పిటిసి, హైదరాబాద్

బైట్: రామచందర్ రావు

**కేబినెట్ సబ్ కమిటీ**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉన్న 8 రకాల మేలు రకం వరి వంగడాల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ నిపుణులు ప్రభుత్వానికి సూచించారు. BPT 5204, తెలంగాణ సోనా , జై శ్రీరామ్ , హెచ్ఎంటీ వంటి ఈ ప్రత్యేక రకాలకు అమెరికా , ఆస్ట్రేలియా,

యూరప్ దేశాలలో అధిక డిమాండ్ ఉందని, వీటి ద్వారా రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ఆదాయం లభిస్తుందని తెలిపారు.

డెస్క్

**పొంగులేటి**

వర్షాకాలం నేపథ్యంలో  రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే , ముందే నివారణ చర్యలు తీసుకోవడం కీలకమని పేర్కొన్నారు.   ఈనెల 19 నుండి వారం  రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ  హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలన్నారు.

డెస్క్

**వివేక్ వెంకటస్వామి**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనను ఒక సామాజిక ఉద్యమంగా మార్చాలని      , ప్రతి పిల్లాడు పనిలో కాకుండా పాఠశాలలోనే ఉండాలని కార్మిక  శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.  బాగ్ లింగంపల్లి లోని  సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో        మంత్రి మాట్లాడు తూ... పేదరికం,  కుటుంబ పరిస్థితుల వల్ల పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ,  అలాంటి వారిని గుర్తించి మళ్లీ బడిలో చేర్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

డెస్క్

**సీతక్క**

గ్రామీణ తెలంగాణను స్వచ్ఛత   ,  పచ్చదనానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని పంచాయతీ రాజ్   , గ్రామీణాభివృద్ధి

శాఖ మంత్రి డా. ధ నసరి అనసూయ సీతక్క సూచించారు. సచివాలయం నుంచి జిల్లా పంచాయతీ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క పారిశుధ్య నిర్వహణ, నిధుల వినియోగం, వన మహోత్సవం, తాగునీటి భద్రత తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

పిటిసి, హైదరాబాద్

**హరీష్ రావు**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆశ చూపి ఈనాడు మోసం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు ఆరోపించారు కృతజ్ఞతకు.. ఆశకు జరిగిన పోటీలో ఆశ గెలిచిందన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా శంకరాయకుంట గ్రామంలో బాలవికాస వాటర్ ప్లాంట్ ను హరీష్ రావు ప్రారంభించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ కాళేశ్వరం నీళ్లు తేవడమే కాకుండా , రైతుబంధు, రైతుబీమా పథకాలు అందించారని, ఇంకా ఎన్నో చేసి కృతజ్ఞతగా ఉన్నామన్నారు.

పిటిసి, సిద్దిపేట

**టీపీసీసీ చీఫ్**

తెలంగాణను సోనియమ్మ ఇస్తే, ఈ అంశంపై పవన్ కళ్యాణ్ అనుచితంగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ ప్రజల వల్లే పెద్ద హీరో అయిన పవన్ , ఏపీ డిప్యూటీ సీఎంగా అక్కడి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

పిటిసి, హైదరాబాద్

**హెల్ప్ఏజ్ ఇండియా**

ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక అవగాహన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హెల్ప్ ఏజ్ ఇండియా ఒక కార్యక్రమం చేపట్టింది. వాతావరణ మార్పుల వల్ల వృద్ధులు ఎదుర్కొంటున్న సవాళ్లు , వారి సంరక్షణ , సామాజిక భద్రతపై

రూపొందించిన జాతీయ నివేదికను వృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ బి. శైలజ , NCCPA వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ... మారుతున్న కాలమాన పరిస్థితుల వల్ల విదేశాల్లో , పట్టణాల్లో ఉండే పిల్లలు .. వృద్ధులైన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పిటిసి, హైదరాబాద్

**యోగా వాక్**

జీవనశైలి వ్యాధులను దూరం పెట్టాలంటే ప్రతి ఒక్కరూ యోగా చేయాలని , ఆయుష్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శశి ప్రభ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో యోగా వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శశి ప్రభ మాట్లాడుతూ... "జీవనశైలి వ్యాధులను దూరం పెట్టాలంటే ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేయాలని తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కల్వకుంట్ల కవిత**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

పిటిసి, ఆసిఫాబాద్

**నిజామాబాద్ కలెక్టర్**

ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి.. అధికారులను ఆదేశించారు.

పిటిసి, కామారెడ్డి

**ఆయిల్ పామ్ మేళా**

మహబూబాబాద్ జిల్లా , మోద్గులగూడెం గ్రామంలో 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా నిర్వహించారు.  ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ... సంప్రదాయ నూనె గింజల పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ ద్వారా ఎకరానికి అధిక నూనె దిగుబడి లభిస్తుందని తెలిపారు.

పిటిసి, మహబూబాబాద్